
మన అంకుశం

అవినీతిపై అక్షర సమరం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 99 | గురువారం 16 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# ‘జగన్ 2.ఓ సూపర్‌యాప్’

## ఆవిష్కరించిన వైయస్ జగన్

## ప్రతి కార్యకర్తను పార్టీతో నేరుగా అనుసంధానించే డిజిటల్ వేదిక



**(అంకుశం, తాడేపల్లి, జూలై 16):**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పార్టీ నాయకత్వంతో నేరుగా అనుసంధానిస్తూ, సమాచార మార్పిడి, సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ‘జగన్ 2.ఓ సూపర్‌యాప్’ను మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, సోషల్ మీడియా వేదికల్లో పార్టీ కార్యకర్తలు పోస్టు చేస్తున్న కంటెంట్‌ను తొలగించడం, వివిధ రకాలుగా అడ్డంకులు సష్టించడం జరుగుతున్న నేపథ్యంలో వైయస్ఆర్‌సీపీకి సొంతంగా ఒక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించినట్లు తెలిపారు. ‘జగన్ 2.ఓ సూపర్‌యాప్’ ద్వారా ప్రతి కార్యకర్త నిర్భయంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలడని, ఎలాంటి బాహ్య జోక్యం లేకుండా పార్టీ కార్యకలాపాల్లో భాగస్వామి కావచ్చని చెప్పారు. పార్టీలో గ్రామస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరినీ ఒకే వేదికపై అనుసంధానించే విధంగా ఈ యాప్‌ను రూపొందించామని తెలిపారు. నియోజకవర్గాలు, జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రతి సమావేశం, ప్రెస్‌మీట్, ముఖ్యమైన కార్యక్రమం, పార్టీ ప్రకటనలను లైవ్ ఫీడ్ రూపంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పోలీసు వేధింపులు లేదా పార్టీకి సంబంధించిన ఏ అంశమైనా ఈ యాప్ ద్వారా నేరుగా పార్టీ దష్టికి తీసుకురావచ్చని చెప్పారు. భవిష్యత్తులో యాప్‌ను మరింత విస్తతంగా అభివద్ధి చేసి, కార్యకర్తల అవసరాలకు అనుగుణంగా కొత్త ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# ఢిల్లీలో ఆకర్షణగా జౌళి శాఖ పెవిలియన్

## జౌళి ప్రదర్శనను తిలకించిన మంత్రి సవిత





**(అంకుశం, ఢిల్లీ, జూలై 16):**

భారత్ టెక్స్ 2026 కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ జౌళి శాఖకు చెందిన పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎక్స్‌పోలో భాగంగా మూడవ రోజైన గురువారం ఏపీ చేనేత, జౌళి శాఖ, బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సందర్శించడంతో పెవిలియన్ విశేష దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రతిష్టాత్మక జౌళి ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న వారి కృషిని ఆమె అభినందించి, కొనుగోలుదారులు, ప్రతినిధులు, పరిశ్రమ భాగస్వాముల నుండి వారికి లభించిన స్పందన గురించి ఆరా తీశారు. ఆమెతో పాటు ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ చైర్మన్ పి.హరిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ పద్మిని సింగ్లా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తా, భారత టెక్స్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, టెక్స్‌పోర్ట్ ఇండస్ట్రీస్ యజమాని నరేన్ గోయెంకా కూడా పెవిలియన్‌ను సందర్శించి ఏపీలో అభివృద్ధి చెందుతున్న జౌళి పర్యావరణ వ్యవస్థ, పెట్టుబడి అవకాశాలపై ఆసక్తిని వ్యక్తం చేశారు.

# అమరావతి పూర్తయితే లక్ష కోట్ల ఆదాయం



175 నియోజకవర్గాల అభివృద్ధికి ఆస్కారం

రాజధాని సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

స్థిరం లేని గొడ్డలి పార్టీ నేత మాటలు నమ్మొద్దు

--మంత్రి నిమ్మల రామానాయుడు

# ఉద్యోగ నియామకాల్లో దళారులను నమ్మొద్దు

## ఏఈఈ నియామక షెడ్యూలులో మార్పు లేదు

## ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

**(అంకుశం, అమరావతి, జూలై 16):**


ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) నియామక ప్రక్రియకు సంబంధించిన షెడ్యూలులో ఎటువంటి మార్పు లేదని సంస్థ చైర్మన్ -- మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి స్పష్టం చేశారు. ఏఈఈ పోస్టుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 20న రాత్రి 11:59 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ షెడ్యూలులో ఎలాంటి మార్పులు లేవని, ఇదే అధికారిక షెడ్యూలు అమల్లో ఉందని స్పష్టం చేశారు. ఏఈఈ నియామకాలకు సంబంధించి సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానళ్లు మరియు ఇతర అనధికార వేదికలలో అసత్య వార్తలు,వదంతులు ప్రచారం అవుతున్నట్లు తమ దష్టికి వచ్చిందని తెలిపారు. అభ్యర్థులు ఇటువంటి తప్పుడు ప్రచారాలను విశ్వసించవద్దని ఆయన సూచించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన అన్ని అధికారిక ప్రకటనలు ఏపీసీపీడీసీఎల్ అధికారిక వెబ్‌సైట్, అధికారిక సమాచార మాధ్యమాల ద్వారానే విడుదల చేయబడతాయని తెలిపారు.అలాగే, ఉద్యోగాలు ఇప్పిస్తామని, నియామకాల్లో సహాయం చేస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులు, మధ్యవర్తులు (దళారులు) పట్ల అభ్యర్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎండీ సూచించారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగినా, హామీలు ఇచ్చినా వాటిని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.



# ‘గ్లోబల్ ఫుడ్ ప్రాసెస్సింగ్ హబ్‌గా ఏపీ

## రూ.30,000 కోట్ల పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

### 17వ ‘ఫుడ్ వరల్డ్ ఇండియా 2026’ సదస్సులో టీజీ భరత్




**(అంకుశం, ఢిల్లీ, జూలై 16):**

ప్రపంచ ఆహార రంగానికి అవసరమైన ముడిసరుకును అందిస్తూ, అత్యాధునిక సాంకేతికతతో వాటిని శుద్ధి (ప్రాసెస్) చేయడంలో ఆంధ్రప్రదేశ్ 'గ్లోబల్ ఫుడ్ ప్రాసెసింగ్ హబ్' గా ఆవిర్భవిస్తోందని రాష్ట్ర భారీ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక సాంగ్రిల్లా హోటల్‌లో ఫిక్కి, డెలాయిట్ సంయుక్తంగా నిర్వహించిన 17వ ‘ఫుడ్ వరల్డ్ ఇండియా 2026’ జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సు ముఖ్య ఇతివత్తం ఆయన ‘స్టెప్ అప్ -- సామర్థ్యం మరియు లాభదాయకత కోసం విస్తత రూపాంతీకరణ‘ ను ఆయన అభినందించారు. సదస్సులో మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, ‘ప్రస్తుత దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీ వంటి రంగాల గురించి మాట్లాడుకుంటున్నారనీ కానీ ఈ దశాబ్దంలో అత్యంత భారీ ఆర్థిక వ్యాపార అవకాశం మన డైనింగ్ టేబుల్‌పై ఉన్న ‘ఆహారం’ రూపంలోనే ఉందని అన్నారు.నేడు ఆహారం అంటే కేవలం వ్యవసాయం మాత్రమే కాదని అది ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, అంతర్జాతీయ భౌగోళిక వ్యూహాత్మక అంశాలతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రపంచ ఆహార ప్రాసెసింగ్ రంగం 8.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ కలిగి ఉండగా, అందులో భారత దేశ వాటా 543 బిలియన్ డాలర్లని, కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అందులో 49 బిలియన్ డాలర్లు (దాదాపు 9 శాతం) వాటాను అందిస్తూ దేశంలోనే అత్యధిక రిజిస్టర్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కలిగిన రాష్ట్రంగా నంబర్ వన్ స్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్ కింది రంగాలలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని మంత్రి ప్రకటించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన గవర్నర్

**(అంకుశం, హైదరాబాద్, జూలై 16):**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల తన భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉన్న పవన్ కల్యాణ్ ను గవర్నర్ అబ్దుల్ నజీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని గవర్నర్ అడిగి తెలుసుకున్నారు.



# సాక్షాత్కార వైభవోత్సవాలకు ముస్తాబైన శ్రీనివాసమంగాపురం ఆలయం





**వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**మూడు రోజుల పాటు వైభవంగా వాహన సేవలు**

**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 16** జూలై 17 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాక్షాత్కార వైభవోత్సవాల సందర్భంగా శ్రీనివాసమంగాపురంలోని ఆలయంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉదయం 6 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షించి ఆలయాన్ని ఆధ్యాత్మికంగా ముస్తాబు చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు.

**మూడు రోజుల పాటు దివ్య వాహన సేవలు**

సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూలై 17న పెద్దశేష వాహనం, జూలై 18న హనుమంత వాహనం, జూలై 19న గరుడ వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనం ప్రసాదించనున్నారు.

**స్వామివారికి పరదాల విరాళం**

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా తిరుపతికి చెందిన భక్తుడు శ్రీ నరసింహులు స్వామివారికి పరదాలను విరాళంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి

**పార్నపల్లి డ్యాం నుంచి ధర్మవరం వరకు విద్యుత్ లైన్లపై ప్రత్యేక పర్యవేక్షణ**

**రైతుల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యల పరిష్కారానికి హరీష్ బాబు సమీక్ష**



**అంకుశం న్యూస్ ధర్మవరం, జూలై 16** ధర్మవరం పట్టణ ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, నీటి సరఫరా సమయంలో విద్యుత్ అంతరాయాల కారణంగా ఏర్పడుతున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు అధికారులను కోరారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి ఆదేశాలు, సూచనల మేరకు గురువారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మున్సిపల్ మరియు విద్యుత్ శాఖ అధికారులతో హరీష్ బాబు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మవరం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయికృష్ణ, డిప్యూటీ ఇంజనీర్ వీరేష్, విద్యుత్ శాఖ ఈఈ శివరాముడు పాల్గొన్నారు. ధర్మవరం పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యలు, నీటి సరఫరాకు విద్యుత్ అంతరాయాల వల్ల కలుగుతున్న ఇబ్బందులు, అలాగే రైతులకు అవసరమైన విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలపై హరీష్ బాబు అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ధర్మవరం పట్టణానికి ప్రధానంగా పార్నపల్లి డ్యాం నుంచి నీటి సరఫరా జరుగుతున్నందున, డ్యాం నుంచి నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, సరఫరా మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని హరీష్ బాబు అధికారులకు సూచించారు. తాడిమర్రి మండల పరిధిలోని దాడితోట, బత్తలపల్లి మండలంలోని తంబాపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మార్గాలను ప్రత్యేకంగా పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా నీటి సరఫరా వ్యవస్థకు విద్యుత్ అందించే మార్గాల్లో విద్యుత్ పెట్రోలింగ్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలని హరీష్ బాబు సూచించారు. విద్యుత్ స్తంభాలు, లైన్లకు సమీపంలో పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలు, జంగిల్ వంటి వాటి కారణంగా విద్యుత్ లైన్లకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాలను చేపట్టి విద్యుత్ లైన్లను సురక్షితంగా ఉంచాలని అధికారులను కోరారు. నీటి సరఫరా సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఏదైనా సాంకేతిక లోపం లేదా విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే స్పందించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని హరీష్ బాబు తెలిపారు. నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన విద్యుత్ సరఫరా మార్గాలను ముందుగానే గుర్తించి, వాటిపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలు, పైపులైన్లకు సంబంధించిన ఇబ్బందులు, నీటి సరఫరాలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని హరీష్ బాబు సూచించారు. రైతులకు అవసరమైన విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలపై కూడా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, మరమ్మతులు, సామర్థ్య పెంపు వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారి మార్గదర్శకత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## డ్రిప్ మరియు స్ప్రింక్లర్ నమోదు వారోత్సవాలు - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూలై 16:** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుకు సంబంధించి 100% / 90% రాయితీతో సూక్ష్మ నీటి పరికరాల (డ్రిప్ మరియు స్ప్రింక్లర్) సరఫరా కోసం ప్రత్యేక నమోదు ప్రక్రియ ప్రారంభమవుతోంది. ఈ నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు మాత్రమే. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని 386 "రైతు సేవ కేంద్రాల" (=దీఖ) ద్వారా ఈ కార్యక్రమం జరుగుతుంది. అర్హులైన రైతులందరూ తమ ఆధార్ సంఖ్య ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. జిల్లాలోని రైతులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్‌లో విద్యార్థినుల సృజనాత్మక ప్రతిభ



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ జూలై 16:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు రూపొందించిన వినూత్న ప్రాజెక్ట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. గురువారం నిర్వహించిన వృత్తి, విద్యా నైపుణ్య ప్రదర్శనలో భాగంగా విద్యార్థినులు నిత్యజీవితంలో ఉపయోగపడే ఆవిష్కరణలకు సంబంధించిన వివిధ నమూనాలను రూపొందించి తమ సృజనాత్మకతను, నైపుణ్యాలను చాటారు. ప్రతి నమూనా పనితీరు, దాని ఉపయోగాలను విద్యార్థినులు సందర్శకులకు వివరించి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థినులు రూపొందించిన ప్రాజెక్ట్ నమూనాలను జిల్లా బాలికల సమన్వయ అధికారి కవిత పరిశీలించి విద్యార్థినిల ప్రతిభను అభినందించారు. ప్రాజెక్టుల రూపకల్పన వెనుక ఉన్న ఆలోచనలు, వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకొని, ఇలాంటి వినూత్న ఆలోచనలతో మరింత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థినులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగవేణి, ఉపాధ్యాయిని దివ్యవాణి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినులను అభినందించి ప్రోత్సహించారు. కార్యక్రమం విజయవంతంగా సాగగా, విద్యార్థినులు రూపొందించిన వినూత్న నమూనాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఎంఎల్‌ఎస్ పాయింట్స్ నుంచి రేషన్ షాపులకు నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ జరగాలి

ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి



**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం, జూలై 16:-** మండల్ లెవెల్ స్టాక్ పాయింట్స్ నుంచి రేషన్ షాపులకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ జరగాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కళ్యాణదుర్గం మండలంలోని ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్ ను ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ షాప్ డీలర్లకు నిత్యవసర సరుకుల పంపిణీలో ఎటువంటి తేడాలు లేకుండా సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం అక్కడ ఉన్న స్టాక్ వివరాలు అడిగి తెలుసుకొని నిత్యావసర వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితరులు పాల్గొన్నారు.

## మన గడపకు - మన శ్రావణి, ప్రతి గ్రామానికి ప్రగతి... ప్రతి కుటుంబానికి భరోసా! ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ....



**అంకుశం న్యూస్, పుట్లూరు, జూలై :15** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మంత్రి లోకేష్ తలపెట్టిన గడపగడపకు తెలుగుదేశం, కార్యక్రమాల్లో భాగంగా పుట్లురు మండలం కొత్తపల్లి, కొండగారికుంట గ్రామాలల్లో పర్యటించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తోన్న పథకాల గురించి వివరించారు. గడిచిన రెండేళ్లలో జరిగిన అభివృద్ధికి ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా బొప్పేపల్లి కాలువ అభివృద్ధి పనుల కోసం కూటమి ప్రభుత్వం రూ. 40 లక్షలు మంజూరు చేసిన విషయం తెలియజేశారు. ఈ పనులతో కొత్తపల్లి, కొందారికుంట గ్రామాల్లో రైతులకు సాగునీరు త్రాగునీరు సమస్యకి శాశ్వత పరిష్కారం అని అన్నారు. బొప్పేపల్లి చెరువుకు 0.1 టీఎంసీ నీటి కేటాయింపుతో ప్రాంతంలో జరగనున్న మార్పు గురించి తెలిపారు. ఇక గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో.. రెండు గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బోర్లు, సుబ్బరాయ సాగర్‌కు నీరు వదలడం వంటి పనుల గురించి ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో శింగనమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజలకు హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వినయ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..

**అంకుశం న్యూస్ మడకశిర జూలై.16** మడకశిర పట్టణంలోని తేరు వీధి లో నివసిస్తున్న



టిడిపి కార్యకర్త గోవిందరాజులు ( బజ్జీల బుజ్జి) చిన్న కుమారుడు ఈరోజు మధ్యాహ్నం రోడ్డు యాక్సిడెంట్ లో వినయ్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హుటాహుటిన మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని టిడిపి కార్యకర్త గోవిందరాజులను పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలుగా టిడిపి పార్టీతో పాటు, ఎమ్మెల్యే రాజు, మా అందరి సహాయ సహకారాలు ఉంటాయని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వెంటనే ఎస్సై కృష్ణారెడ్డికు ఫోన్ చేసి యాక్సిడెంట్ చేసిన లారీని వెంటనే పట్టుకొని స్టేషన్ లో ఉంచమని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో దగ్గరుండి డాక్టర్ సహాయంతో పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# నిర్మాణాలు చేపడుతూ తరగతులు ఎలా నిర్వహిస్తారు





**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు**

**పాఠశాల రిజిస్ట్రేషన్ ఒక పేరుతో నిర్వహణ మరో పేరుతో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్**

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 13 :** పాఠశాల నిర్మాణాలు చేపడుతూ తరగతి గదులు ఎలా నిర్వహిస్తారని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం ఉరవకొండలోని శివరాం రెడ్డి కాలనీలో ఉన్న గురు సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేపడుతూ తరగతులు నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకున్న విద్యార్థి సంఘం నాయకులు అక్కడికి చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎమ్. హిరణ్య, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ఎం వి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ధనుంజయ మాట్లాడుతూ పాఠశాల గదులు నిర్మాణాలు చేపడుతూ తరగతులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. పాఠశాల రిజిస్ట్రేషన్ గురుసాయి పేరు మీద ఉన్న పబ్లిసిటీ మాత్రం వేరే పాఠశాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఎలా ప్రచారం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప అక్కడకు చేరుకొని గురు సాయి బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ నిలుపుదల చేశారు. విద్యార్థుల ప్రాణాలతో, భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేస్తామని విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప స్పష్టం చేశారు. టెక్స్ట్ బుక్ నోట్ పుస్తకాలు యూనిఫామ్ బూట్లు ఇలాంటివి కచ్చితంగా పాఠశాలలను కోరాలని నిబంధన పెడుతూ అధిక ధరలుగా అమ్ముతూ వేలాది రూపాయల సొమ్ము చేసుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతి పాఠశాలలో కూడా తరగతుల వారీగా ఫీజు పర్టికులర్ బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శివ, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనంత తెలుగుదేశం పార్టీ పరిస్థితులపై చర్చ

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో భేటీ అయిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్లి**



**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 16** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటి అయ్యారు. గురువారం విజయవాడలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. గత కొన్ని రోజులు పార్టీ తరుపున చేపట్టిన కార్యక్రమాలు, ఎస్ఐఆర్ వంటి వాటిపై చర్చించారు. పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేయాలని సూచించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా ఎన్నికలతో పాటు పలు అంశాలను పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు..

## రామగిరి మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పరిటాల సునీత....





**అంకుశం న్యూస్, రామగిరి, జూలై : 16** రామగిరి మండలం పేరూరు ప్రాజెక్టు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం ఆమె ఆసుపత్రికి వెళ్లగానే.. అక్కడున్న వైద్యులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, రోగులకు అందుతున్న చికిత్సలను పరిశీలించారు. ఆసుపత్రితో పాటు పరిసరాల్ని పరిశీలించి.. వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వైద్యులు సమయానికి రావాలన్నారు. రోగులతో మర్యాదపూర్వకంగా ఉండాలని.. పెద్ద సమస్య ఉంటే తప్ప.. ఇతర హాస్పిటల్స్ కు రెఫర్ చేయవద్దన్నారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మసీ (మెడిసిన్స్) నిర్వహణ కోసం ప్రత్యేకంగా గది, వైద్యం కోసం వచ్చిన వారికి తగినన్ని బెడ్లు లేకపోవడం, నీటి సమస్యను ఎమ్మెల్యేకి వివరించగా వాటిని పరిష్కరిస్తామన్నారు. అనంతరం కంబదూరు మండలం రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన కుటుంబ శ్రేయోభిలాషి పెద్ద వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే సునీత ఆయన నివాసానికి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ తర్వాత వెంకటాపురంలోని తన కార్యాలయానికి వివిధ కారణాలు సమస్యలు నిమిత్తం వచ్చిన వారితో సమావేశమయ్యారు. వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు...

## లింగ వివక్ష నిర్మూలన పై అవగాహన



**అంకుశం న్యూస్ ఉరవకొండ జులై 16 :** ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డెప్యూటీ హెల్త్ ఎద్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎమ్డి. షఫీ, సీహెచ్ఓ నాగరంగయ్య లింగవివక్ష నిర్మూలన, పిసిపిఎన్డీటీ చట్టం మరియు బాలిక సంరక్షణ యెక్క ఆవశ్యకత బాల్యవివాహల నిర్మూలన జనాభా పక్షోత్సవాలు మొదలగు అంశాలపై అవగాహనా కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షత వలన సమాజం లో మగపిల్లల సంఖ్య ఆడపిల్లల సంఖ్య మధ్య వ్యత్యాసం పెరిగి ఆడపిల్లల సంఖ్య తక్కువ తగ్గి అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. దీనికి కారణం గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు జరిపి కడుపులో ఉన్నది ఆడపిల్ల ఐతే బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. పిసిపిఎన్డీటీ చట్టం ప్రకారం గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అన్నారు అలాగే బాల్య వివాహల కలిగే అనర్థలు తెలియ చేసారు. బాలికలకు చదువు యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. అలాగే జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రిష్ణప్రసాద్ హెల్త్ సూపర్ వైజర్ శేఖర్, సిహెచ్ఓ హెప్సిబ, ఉపాధ్యాయులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దుర్భాషలాడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఉరవకొండ తాలుకా జర్నలిస్టులు డిమాండ్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 16 :** కళ్యాణదుర్గం నియోజ కవర్గంలోని బ్రహ్మసముద్రం ఓ విలేఖరిపై తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్భాషలాడి బెదిరెంచిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఉరవకొండ తాలూకా జర్నలిస్టులు గురువారం ఉరవకొండ తహసిల్దార్ అరుణకు వినతి పత్రం అందజేశారు. గత రెండు రోజులు క్రిందట బ్రహ్మ సముద్రం మండలంలో పనిచేస్తున్న సాక్షి విలేఖరి వాస్తవిక వార్తలు రాశారు. వాస్తవిక వార్తలను చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు జీర్ణించుకోలేక విలేకరిపై దాడికి యత్నించడం కాకుండా దుర్భాషలాడారు. విలేకరులు సమాజం కోసం పాటుపడుతూ అన్ని వర్గాల ప్రజలను మేల్కొల్పే విధంగా వాస్తవిక వార్తలు రాస్తే విలేకరులపై దుర్భాషలాడడం, దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఉరవకొండ తాలూకా జర్నలిస్టులు మండిపడ్డారు. జర్నలిస్టులకు సమాజంలో ఎలాంటి భద్రత లేకపోవడం చాలా బాధాకరమని జర్నలిస్టుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను దుర్భాషలాడి, దాడి చేసిన వారిపై జర్నలిస్టులకు సంబంధించిన చట్టాలను అధికారులు అమలు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తు దినాల్లో విలేకరులపై దాడులు, దుర్భాషలాడకుండా, చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఉరవకొండ తాలూకా జర్నలిస్టులు పి.వై.సుంకన్న, భీమప్ప, రామాంజనేయులు, షేక్షావలి, ఆనందరావు, ప్రతాప్ రెడ్డి, వెంకటేశులు, జమీల్, రాజేష్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్ షాపుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎస్ఐ కి మాజీ మంత్రి డా" సాకే శైలజనాథ్ వినతి పత్రం అందజేశారు.....



**అంకుశం న్యూస్, సింగనమల, జూలై :16** నియోజకవర్గంలోని గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ బెల్ట్ షాపుల వ్యవహారంపై ఎక్సైజ్ ఎస్ఐ గారిని కలిసి శింగనమల సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు సాకే శైలజానాథ్ గారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో యువత, కూలీలు, పేద కుటుంబాలు ఈ అక్రమ మద్యం విక్రయాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయని, వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకుని బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడంలో విఫలమైతే, బెల్ట్ షాపుల ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని, అవసరమైతే సంబంధిత ఎక్సైజ్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఎదుట కూడా నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ మద్యం వల్ల అనేక కుటుంబాలు తీవ్ర విషాదంలోకి వెళ్లాయని, కల్తీ మద్యం కారణంగా ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శింగనమల మండల కేంద్రంలో ఉదయం నాలుగు ఐదు గంటలకే బెల్ట్ షాపులు తీస్తూ మద్యాన్ని విక్రహిస్తున్నారు. నిన్నటి రోజున శింగనమల మండల కేంద్రంలో కుటుంబ పెద్దలను కోల్పోయి ఆ ఇంటిలో ఆడబిడ్డలు అనాథలుగా జీవనం సాగిస్తున్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఈరోజు అండగా నిలిచింది ఎవరు? వారి జీవితాలకు బాధ్యత ఎవరిది? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిర్మూలించి, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతతో రాజీ పడే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకుని బెల్ట్ షాపులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాజీ మంత్రి డా "శైలజనాథ్ స్పష్టం చేశారు.

## ఊర చెరువుకు పై అభ్యంతరాలు ఉంటే చెప్పండి అంటూ వైఎస్ఆర్సిపి నాయకులకు కూడా ఆహ్వానం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 16:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం కుతుకులూరు గ్రామ ఊర చెరువుకు చెందిన 5 ఎకరాల 86 సెంట్లు యధా పూర్వస్థితికి తీసుకురావాలా గ్రామస్తుల అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయా దీనిలో ఏదైనా కోర్టును అభ్యర్థించడం కోసం అనుకూలమైన పరిస్థితి ఏమైనా ఉందా అనే విషయం తెలియజేయడం కోసం నాలుగోసారి గ్రామంలో సమావేశం కావడం వైఎస్ఆర్సిపి నాయకులకు కూడా ఆహ్వానం పంపించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కుతుకులూరు ఊర చెరువు సమస్య పరిష్కారం కోసం గ్రామస్తులు, కూటమి నేతలు, అధికారులతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి కి చెందిన మాజీ ఉపసర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి అభిప్రాయం కోసం ఇంటికి సంబంధిత అధికారులు, కొంతమంది ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి వెళ్ళడం జరిగింది. అయితే నాగిరెడ్డి అనారోగ్యం కారణంగా అందుబాటులో లేకపోవడంతో తిరుగివెళ్లిపోయారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి ఆరోగ్యం తొందరలో కుదుటపడి సమావేశానికి రావడం లేదా ఇంటికి ఆహ్వానించడం జరిగితే తమ అభిప్రాయం తీసుకోవడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో సహకరించాలని వీలుంటే సమావేశానికి వచ్చి ఆయన అభిప్రాయం కూడా తెలియజేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పడం జరిగింది.

## ప్రభుత్వ ఆదేశాలు మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు కంటి వైద్యులు డా. ఉరుకుందప్ప



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 16** చక్కటి కంటి చూపు అనేది వ చక్కటి కంటిచూపు అనేది అందరికీ వెలుగునిస్తుందని ఆప్తారామిక్ ఆఫీసర్ మరియూ కంటి వైద్యులు డా. ఉరుకుందప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని గొట్లూరు జడ్పీ హెచ్ఎస్ పాఠశాల యందు 131 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం వారికి వైద్య చికిత్సలు అందించగా కేవలం నలుగురికి మాత్రమే కంటి అద్దముల అవసరం ఉన్నదని వారు తెలియజేశారు. తదుపరి కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. త్వరలో ప్రభుత్వం ద్వారా అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. తదుపరి కంటి సంరక్షణ గూర్చి వాటి ఆవశ్యకత గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, మలేరియా అసిస్టెంట్ ఆంజనేయులు, ఏఎన్ఎం నీరజ, హెడ్మాస్టర్ జగన్నాథం, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా ఉద్యమం

## ఈనెల 19న కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులు పరిశీలన

## ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి





**అంకుశం న్యూస్‌అనంతపురం, జూలై 16 :** కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రత్యేక ఉద్యమాన్ని చేస్తామని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు లైఫ్‌లైన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతల పథకం, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైందన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులను అన్ని జిల్లాల్లో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీలు అధ్యయనం చేసి అదనపు జలాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. వాస్తవానికి హంద్రీనీవా ద్వారా 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల జనాభాకు తాగునీరు అందాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో హంద్రీనీవాకు రూపకల్పన చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండ వద్ద 40 టీఎంసీలకు శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత 1999లో ఆత్మకూరు వద్ద 5 టీఎంసీలకు కుదించిన విషయాన్ని గుర్తు చేశారు. 2004 వరకు హంద్రీనీవా పనులు ముందుకు సాగలేదని, వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 2005లో 5 టీఎంసీల జీవో రద్దు చేసి 40 టీఎంసీల సామర్థ్యంతో పనులు శరవేగంగా చేపట్టారని తెలిపారు. దాని ఫలితంగానే 2012లో కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా జీడిపల్లికి వచ్చాయని అన్నారు. చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగానే నికర జలాలు లేకుండా మిగులు జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3850 కోట్లతో పనులు చేశామని గొప్పలు చెబుతున్నారని, కానీ అనుకున్న మేరకు నీళ్లు రాలేదన్నారు. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీళ్లు తరలిస్తుండడం వల్ల సీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవాను 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టి టెండర్లు కూడా పూర్తి చేశామన్నారు. ఆలోగా ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో మళ్లీ చంద్రబాబు 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారన్నారు. తక్కువ సమయంలోనే 51 టీఎంసీలు తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవ పరిస్థితి అలా లేదని తెలిపారు. నిజంగా 3850 క్యూసెక్కులు వచ్చి ఉంటే 170 రోజుల్లోనే 51 టీఎంసీలు వస్తాయని, మరి 242 రోజులు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. పైగా హంద్రీనీవా ప్రధాన కాలువను కుదించి బ్రాంచ్ కెనాళ్లను పెంచడం గతంలో ఎక్కడా జరగలేదని తెలిపారు. హంద్రీనీవా లైనింగ్ పనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయినట్లు చెప్పారు. హంద్రీనీవా పనుల విషయంలో అంచనాలు పెరగడం తప్పితే ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 19వ తేదీన హంద్రీనీవా పనులను కూడేరు మండలం చోళసముద్రం వద్ద పరిశీలించనున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో గ్రేటర్ రాయలసీమ వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిశీలన ఉంటుందన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తీసుకురావడం వల్లే రాయలసీమకు మేలు జరుగుతుందన్నారు. హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా శ్రేయస్సు గురించి ఆలోచించాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ నీటి ప్రాజెక్టులు, రాయలసీమ లిఫ్ట్ కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ఆల్మట్టి, అప్పర్ భద్ర, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల కారణంగా రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా విషయంలో ఆదిలోనే గొంతునొక్కే ప్రయత్నాలను గతంలో చంద్రబాబు చేశారని, అందులో భాగంగానే 40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారని గుర్తు చేశారు. హంద్రీనీవా నీళ్లు కుప్పంకు వెళ్లకపోతే అసలు ఈ ప్రాజెక్టు గురించే చంద్రబాబు ఆలోచన చేసేవారు కాదన్నారు. ఈనెల 19వ తేదీన చోళసముద్రం సమీపంలో హంద్రీనీవా కాలువను పరిశీలించి ఆ ప్రాంత రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు.

# అమరావతిలో నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను పరిశీలించిన మంత్రులు





### మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి సందర్శన

**అంకుశం న్యూస్ అమరావతి జూలై 16 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న నూతన ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను మంత్రులు, అధికారులతో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నేడు పరిశీలించారు. మున్సిపల్ శాఖమంత్రి పొంగూరు నారాయణ, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సందర్శించారు. నూతనంగా నిర్మిస్తున్న నివాస సముదాయంలోని ఫ్లాట్లు, నిర్మాణ నాణ్యత, ఆధునిక వసతులు, భద్రతా ప్రమాణాలు, పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించిన నాయకులు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులకు అత్యుత్తమ వసతి కల్పించాలనే లక్ష్యంతో అమరావతిలోని రాయపూడి ప్రాంతంలో 12 అంతస్తుల చొప్పున 12 భారీ టవర్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. మొత్తం 288 విశాలమైన ఫ్లాట్లు సిద్ధమవగా, ఒక్కో ఫ్లాట్ సుమారు 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించబడింది. నిర్మాణ పనులు దాదాపు పూర్తికాగా, త్వరలోనే ప్రజాప్రతినిధులకు కేటాయించే తుది ప్రక్రియను సీఆర్‌డీఏ చేపట్టనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందని అన్నారు. రాజధాని నిర్మాణంతో పాటు ప్రజాప్రతినిధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అత్యున్నత ప్రమాణాలతో ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ అత్యాధునిక ఎమ్మెల్యే క్వార్టర్స్ మరో నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. త్వరలోనే ఈ క్వార్టర్స్ ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి రావడం ద్వారా రాజధాని పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పూర్తిస్థాయిలో ఉపయోగించాలి-ఎంపీడీవో నరేంద్ర రెడ్డి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 16:** ప్రతి గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కార్యదర్శులు అంతా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పెదపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎం ఎస్ ఎన్ రెడ్డి, ఎంజిఓ భానూజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాల్లో ప్లాస్టిక్, ఇతర వస్తువులు తీసుకుని నిత్యవసర సరుకులు ఇచ్చే రథం అన్ని వీధులకు తిప్పాలని క్రమంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ లేకుండా చేయాలని కార్యదర్శులకు సూచించారు. సెర్ఫ్ డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం గ్రామాల్లో ప్రతినెల 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారి వారి ఇళ్లకు వెళ్లి మాత్రమే పంపిణీ చేయాలని వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.కార్యాలయాలకు ఎవరిని రమ్మనవద్దని హెచ్చరించారు.

## పక్కా సమాచారంతో అక్రమ మట్టి రవాణా చేస్తున్న లారీలు సీజ్- ఎస్సై జి. సురేంద్ర



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 16:** అయినవిల్లి మండలం మడుపల్లి లంక భూముల్లో నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా యదేచ్ఛగా అక్రమ మట్టి, బొండు ఇసుక రవాణా చేస్తున్న నాలుగు లారీలను బుధవారం రాత్రి 11.30 గంటల సమయంలో కొత్తపేట ఎస్సై జి సురేంద్రకి వచ్చిన సమాచారంతో వాడపాలెం బండారుపేట పరిధిలో పట్టుకుని కొత్తపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఏ.ఎస్.డి.డి జాబితా పెండింగ్ త్వరితగతిన పూర్తి చేస్తాం..

### వీడియో కాన్ఫరెన్స్ లో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ కి వివరించిన కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..





**అంకుశం న్యూస్‌అనంతపురం, జులై 16 :** అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం 2026 ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణలో భాగంగా డిజిటలీకరణ, ఏ.ఎస్.డి.డి జాబితాల తయారీ మరియు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పనులలో పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా ఏ.ఎస్.డి.డి (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డబుల్) జాబితాలకు సంబంధించి మొత్తం 31,914 ఎన్యుమరేషన్ ఫారాలు రావడం జరగగా, అందులో ఇంకా 7,274 పెండింగ్ ఉండడం జరిగిందని, పెండింగ్ త్వరితగతిన పూర్తి చేస్తామని వివరించారు. నో మ్యాపింగ్ సంబంధించి అనంతపురం అర్బన్ లో 91,170 ఉన్నాయని, వాటిని మళ్లీ సరిచూడడం (రీవెరిఫై) చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా జిల్లాలో 2,226 పోలింగ్ కేంద్రాలు ఉండగా, కొత్తగా 330 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.

## వసతి గృహాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మిరెడ్డి





**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం, జూలై 16:-** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోవార్డన్లు వసతి గృహాలలోని విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం, ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని మరియు ప్రభుత్వ బాలికల వసతి గృహము కళ్యాణదుర్గం నెంబర్-2 ను ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వసతి గృహాలలో టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని మరియు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి సాహిదా బేగం, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి కుశుబు కొఠారి, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యా ప్రదాతకి ఎమ్మెల్యే నల్లమిల్లి ఘన నివాళులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 16:** అనపర్తి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు పడాల అమ్మిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,పడాల వెంకట రామారెడ్డి (పడాల రాము)నివాళులర్పించారు.గురువారం అనపర్తి జిబిఆర్ కళాశాల ప్రాంగణంలో గల పడాల అమ్మి రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అమ్మి రెడ్డి తనయుడు మాజీ జెడ్పిటిసి,రాష్ట్ర సర్పంచుల సమైక్య మాజీ అధ్యక్షులు పడాల వెంకట రామారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో కూటమి నేతలు మల్లిడి ఆదినారాయణరెడ్డి, ఓగిరెడ్డి రాధా కృష్ణారెడ్డి, మామిడిశెట్టి శ్రీను,చింతా ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి,హరినాధ రెడ్డి తదితరులు ఉన్నారు.